తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

గురువారం

29 జనవరి 2026

పేజీలు : 12

Follow :

# నిబద్ధతతో ఎన్నికల విధులు

- జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్, ఐఏఎస్
- మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై సాధారణ పరిశీలకుల సమీక్ష
- ఎన్నికల ఏర్పాట్లను వివరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 28 జనం సాక్షి)**
జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆయా నోడల్ అధికారులు సమన్వయంతో తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్ కుమార్, ఐఏఎస్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్ కుమార్ నోడల్ అధికారులతో సమావేశమై, జిల్లాలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, జిల్లాలోని 11 మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్ల వివరాలను సాధారణ పరిశీలకులకు వివరించారు. నేటి నుండి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందని, రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం మున్సిపల్ ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. సమీక్ష సమావేశంలో ఆయా నోడల్ అధికారులకు కేటాయించిన విధుల అమలు పురోగతి, ఇప్పటివరకు చేపట్టిన చర్యలపై సాధారణ పరిశీలకులు వివరంగా ఆరా తీశారు. దీనిపై నోడల్ అధికారులు తమ బాధ్యతల పరిధిలో చేపట్టిన చర్యలను పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు పలు సూచనలు చేసి, ఎన్నికల ప్రక్రియను ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు, నోడల్ అధికారులు జానకి రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్.బి. రామాచారి, అఖిలేష్ రెడ్డి, అరుణ, తులచ్య నాయక్, జగదీష్, కిరణ్ కుమార్, చలపతిరావు, బాల్ రాజ్, విజయలక్ష్మి, స్వప్న, ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.



## ఇబ్బందులు లేకుండా మున్సిపల్ ఎన్నికలు

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 28(జనం సాక్షి):**
వమహబూబ్ నగర్ నగర పాలక సంస్థ కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,సాధారణ ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయని దేవి తో కలిసి నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేయుటకు పోటీ చేసే అభ్యర్థులకు ఎలాంటి లోటుపాట్లు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థులు ఏఏ ధ్రువీకరణ పత్రాలు జత చేయాలో చెక్ లిస్ట్ స్పష్టంగా తెలిసేలా ప్రదర్శించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ఏమైనా సందేహాలు ఉంటే మిగతా 3లో..



## నామినేషన్ కేంద్రాల వద్ద బందోబస్తు

5

- పరిశీలించిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్





## నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

5



## బిఆర్ఎస్, బీజేపీల నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

- మంత్రుల సమక్షంలో చేరిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు

5

## పాఠశాలల్లో నిర్మాణ పనులను మార్చిలోపు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా బ్యూరో జనవరి 28 (జనం సాక్షి): జిల్లాలో విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పాఠశాలల్లో జరుగుతున్న (సివిల్ వర్క్స్) నిర్మాణ పనులను మార్చి లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో విద్యా శాఖ, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో పాఠశాలల్లో జరుగుతున్న వివిధ నిర్మాణ పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .జిల్లాలో విద్యాశాఖలో జరుగుతున్న సివిల్ వర్క్స



నిర్మాణ పనుల గురించి ఆయా అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 11 కేజీబీలలో సమగ్ర శిక్ష నిధుల ద్వారా 2 కోట్లు మంజూరు అయ్యాయని అందులో మూడు కేజీబీవిలలో మిగతా 4లో..



## బొమ్మనపల్లిలో ప్రేమ జంట ఆత్మహత్య

**, అచ్చంపేట జనవరి 28 జనం సాక్షి:**
మండల పరిధిలోని బొమ్మనపల్లి గ్రామంలో ప్రేమ జంట సూసైడ్ చేసుకున్న ఘటన న అచ్చం పేట మండలం సిద్దా పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మిగతా 2లో..

## మున్సిపల్ ఎన్నికల పరిశీలకులుగా జీ లక్ష్మీబాయి

**వనపర్తి బ్యూరో జనవరి 28 జనం సాక్షి**
వనపర్తి జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికలు నియమ నిబంధనల ప్రకారం పకడ్బంగా నిర్వహించేందుకు సాధారణ ఎన్నికల పరిశీలకులుగా మార్కెటింగ్ డైరెక్టర్ జి. లక్ష్మీ బాయి, వ్యయ పరిశీలకులుగా యం. శ్రీనివాసులు,జిల్లా ఆడిట్ అధికారి, నాగర్ కర్నూల్ లను ఎంపిక చేస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం మున్సిపల్ ఎన్నికల మిగతా 4లో..





## అయిజ 16వ వార్డు అభ్యర్థి ఇంటింటి ప్రచారం

**అలంపూర్,జనవరి28(జనం సాక్షి,):** అయిజ మున్సిపల్ ఎన్నికలలో 16వ వార్డు ఎస్సీ కాలనీ కాంగ్రెస్ అభ్యర్థి మద్దిలేటి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు ఎక్స్ కౌన్సిలర్ దేవరాజు గిత్తల,ఎక్స్ కౌన్సిలర్ రాజు, నారాయణ,మైనర్ బాబు కాంగ్రెస్ నాయకుడు దేవేందర్, బాల్రాజ్, కాంట్రాక్టు తిమ్మన్న, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బికెఎస్ ఆధ్వర్యంలో ఘనంగా భారత మాతా, గోమాత పూజ



**నారాయణపేట జనవరి 28(జనం సాక్షి):**
నారాయణపేట జిల్లా కేంద్రంలోని భారతీయ కిసాన్ సంఘం కార్యాలయంలో బుధవారం భారత్ మాత గోమాత పూజ ఘనంగా నిర్వహించారు. బికేఎస్ ఆధ్వర్యంలో జనవరి 26 నుండి ఫిబ్రవరి రెండు వరకు ప్రతి గ్రామంలో భారత్ మాత పూజ నిర్వహించి ప్రతి రైతు పాల్గొనాలని భారతీయ కిసాన్ సంగ్ పిలుపునిచ్చిన నేపథ్యంలో పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి కే ఎస్ రాష్ట్ర జోన ల్ కార్యదర్శి వెంకోబా, జిల్లా సహకార దర్శి ఓబులాపురం మైపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షు డు శాశమోల బాలప్ప, గౌడుగు లక్ష్మీ నారాయణ, బాపనపల్లి రాము, నగర అధ్యక్షుడు ఆకుల వెంక టప్ప, నగర ఉపాధ్యక్షుడు తంగు విశ్వనాథ్ రెడ్డి ,జాజాపురం మన్నే లక్ష్మీకాంత్ ,కాట్రే రాములు, షేర్నపల్లి కూర రాములు,మండల అధ్యక్షులు గడప శ్రీనివాస్, ఉట్కూరు మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్,అవసరం పల్లి పిరపళ్ళ అరుంధతి, పళ్ళ నరసింహులు, దేవేందర్ ,నరసింహారెడ్డి,నాగరాజు,తాళంగేరి శ్యామ్, ఉప సర్పంచ్ ఆనందు, మున్కంపల్లి మల్లికార్జున్ పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన వ్యాపారవేత్త



**రాజాపూర్, జనవరి18(జనంసాక్షి) :**మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో ఒకేరోజు రెండు కుటుంబాల్లో విషాదం అలుముకున్న సందర్భంలో గ్రామానికి చెందిన పసులది లింగా రెడ్డి ఆ కుటుంబాలకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి 5000/-రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో నారాయణ రెడ్డి, చెన్నా రెడ్డి, శ్రీశైలం, శ్రీశైలం , రంగయ్య, రాములు, మల్లయ్య, శివలింగం, యాదయ్య.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ టికెట్ వచ్చిందని ప్రచారం చేస్తే కఠిన చర్యలు

**నారాయణపేట జనవరి 28(జనం సాక్షి):**
నారాయణపేట మున్సిపాలి టీలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయు అభ్యర్థుల పేర్లు ఇంకా అధిష్టానం కానీ కుంభం శివకుమార్ రెడ్డి అధికారికంగా ఎవరిని ప్రకటించ లేదనీనారాయణపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సలీం ఒక ప్రకటనలో స్పష్టంచేశారు.పార్టీ టికెట్ ఖరారు అయినట్టు ఎవరైనా పెట్టుకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ హెచ్చరించారు.

# చేతి వృత్తులపై విద్యార్థుల్లో అవగాహన

**పెబ్బేరు జనవరి 28 (జనం సాక్షి )**
చేతివృత్తులపై విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని, పెబ్బేరు మండల విద్యాధికారి జయ రాములు కోరారు. వస్త్ర మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ, అభివృద్ధి కమిషనర్ హస్తకళలు సేవా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం రంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల చేతి వృత్తులపై విద్యార్థులకు వివిధ రకాలైనటువంటి చేతి వృత్తిలో తయారుచేసిన వస్తువులు ప్రదర్శించారు. లెదర్ షూస్, ఎంబ్రాయిడరీ నైపుణ్యా లు, బట్టల పై డైయింగ్ చేయడం, అలంకరణ పూల తయారీ ప్రదర్శనతో పాటు అవగాహన కల్పించారు. హైదరాబాదు చల్ చల్ పాల్,పవన్ సిబ్బంది పాల్గొన్నారు. హస్తకళలను విద్యార్థులు నేర్చుకొని జీవితంలో ముందడుగు వేయడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. పర్యావరణాన్ని హాని కలిగించకుండా స్వయం ఉపాధి చిన్నప్పటి నుంచే ఎదుగుతూ అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉందని తెలిపారు. వీరితోపాటు వెదురు హస్తకళ నిపుణులు రాష్ట్ర రిసోర్స్ పర్సన్ మురళీకృష్ణ వెదురుతో అనేక రకాలైన కళాఖండాలు తయారుచేసి, పర్యావరణహితంగా ఎన్నో లాభాలు




పొందవచ్చని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యవేక్షణ బృంద సభ్యులు మన్య నాయక్, పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీనివాసులు , గోవర్ధన్ రెడ్డి,అరుణకుమారి దేవ, వరలక్ష్మి, శ్రీదేవి, రాజశేఖర్ గౌడ్ నాగన్న కల్పన, విద్యార్థులు పాల్గొన్నారు.

## బొమ్మనపల్లిలో ప్రేమ జంట ఆత్మహత్య

బొమ్మనపల్లి గ్రామంలో జరిగింది. కథనం ప్రకారం.. బొమ్మనపల్లి గ్రామానికి చెందిన దాసరి ముత్యాలు వయసు 60 సంవత్సరాలు అతని కుమారుడు ప్రశాంత్ పదర మండలం చిట్లంగుంట గ్రామానికి చెందిన సువర్ణ ప్రేమించుకున్నారు. వీరిది ఒకటే సామాజిక వర్గం కాగా పెళ్లి చేసు కుందామని భావించారు. ఇటీవల అమ్మాయి ఇంటికి అబ్బాయి రావడంతో ఆమె తల్లిదం డ్రులు మందలించారు. ఈ క్రమంలో ఇరువు రు మనస్తాపానికి గురయ్యారు. రెండు రోజుల క్రితం అమ్మాయి అబ్బాయి గ్రామాని కి వచ్చింది. వారిద్దరూ ఏమి ఆలోచించ ుకున్నారో ఏమో గాని మంగళవారం రాత్రి గదిలో ఉరి వేసు కుని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషయం పోలీసులకు తెలియడంతో అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాస్, సీఐ నాగరాజు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అచ్చంపేట ఆస్పత్రికి తరలించారు. ముత్యాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు.

## ఉపాధి హామీ పథకం పేరు మార్పు సరికాదు

**డిసిసి గద్వాల జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి**

మల్దకల్ జనవరి 28(జనం సాక్షి)గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మారుస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా తిరస్కరిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని అమరవాయి, బిజ్వారం,కుర్తి రావులచెరువు ప్రజలు,నాయకులు గ్రామసభల ద్వారా ఏకగ్రీవంగా తీర్మానం చేసిన వినపత్రాన్ని బిజ్వారంలో గాంధీ విగ్రహం దగ్గర బుధవారం గద్వాల జిల్లా డీసీసీ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి కి సర్పంచులు శైలజ శ్రీనివాస్ రెడ్డి,తూమ్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు.డిసిసి జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి మాట్లాడుతూదేశంలోని పేద, గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్పు చేయడం సరికాదని ఆయన అన్నారు.ఈ పథకంలోని మహాత్మా గాంధీ పేరును తొలగించడం గాంధీజీ



ఆశయాలకు అవమానకరమన్నారు. కేంద్రంలోని భాజాప ప్రభుత్వం చేస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్యకు ఇది నిదర్శనమన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిమ్మప్ప,శ్రీనివాసులు, పడలోని భాయి సవరన్న, హెచ్ అంజని,వడ్డే గోపాల్, బి శ్రీను,పెద్ద శీలన్న, వెంకటన్న, హెచ్ వెంకటేశ్వర్లు,దేవరాజ్ పాల్గొన్నారు.

# నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్, గోడపత్రిక విడుదల





**నాగర్ కర్నూల్ జనవరి 28 (జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్ అసోసియేషన్ 2026 సంవత్సరపు క్యాలెండర్, గోడపత్రికలను వారి సంఘం ఆధ్వర్యంలో బుధవారం నాడు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో డిప్యూటీ సూపరిడెంట్ డాక్టర్ వి.శేఖర్, చిన్నపిల్లల విభాగ్యపతి డాక్టర్ నరహరి, నర్సింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జానకి దేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఆనంద్, కమిటీ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డిప్యూటీ సూపరిడెంట్ డాక్టర్ వి.శేఖర్ మాట్లాడుతూ, రోగికి వైద్యుని తర్వాత అత్యంత సేవలందిస్తున్నది నర్సింగ్ అధికారులే అని, ఈ జిల్లాలో ఆసుపత్రులలో రోగులకు మెరుగైన సేవలు, చికిత్సలు అందించుటకు నర్సింగ్ అధికారులతోడ్పాటు ఎంతైనా అవసరమని అన్నారు. 2026 సంవత్సరంలో నర్సింగ్ అధికారులు ఐక్యతతో ఉంటూ మరిన్ని ఆరోగ్య సేవలు ఈ ప్రాంతంలో, జిల్లాలోని రోగులకు మెరుగ్గా అందించాలని ప్రత్యేకంగా సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరిడెంట్ పెర్సీ సుమన్,హెడ్ నర్సులు నిర్మల, అమూర్త, నర్సింగ్ అధికారుల అసోసియేషన్ సభ్యులు యాదగిరి, మన్మోహన్ రెడ్డి, మరియమ్మ, రాజశేఖర్, కేశవ్, అంజి, కిరణ్,రాజు, మహేష్, జ్ఞానేశ్వరి, రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్ లు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ దశరథం, మినిస్ట్రీయల్ సిబ్బంది రామచంద్రయ్య, రవి, కమిటీ సభ్యులు రూప, సువేద, కవిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# శబాష్ పల్లిలో ఘనంగా భేటీ జన్మోత్సవం

**శివ్వంపేట జనవరి 28 జనంసాక్షి :** ఎవ్వరూ కూడా ఆడ శిశువులకు బయట విక్రయించ వద్దని పసి పిల్లలను విక్రయిస్తే, ఆత్మహత్య సందృశ్యమే అవుతుందని సర్పంచ్ అయ్యగారి యాదగిరి అన్నారు. మండల పరిధిలోని శబాష్ పల్లి గ్రామంలో బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో జరిగిన భేటీ జన్మోత్సవం కార్యక్రమానికి ఆయన హాజరై, శిశువులకు అన్న ప్రసన్న చేసి, ఊయ్యాలలో శిశువులను పరుండా బెట్టారు. బాలసారా, అన్నప్రాసన అదేవిధంగా అక్షరాభ్యాసం, గర్భిణీ మహిళలకు శ్రీమంతం చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో సర్పంచ్ మాట్లాడుతూ శిశువులను విక్రయించే వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు



తీసుకోవాలన్నారు. సమాజంలో తల్లిదండ్రులు బాధ్యతతో వ్యవహారించాని, తల్లిదండ్రులు మొదటగా వారి పిల్లల ఎదుగుదల, వారి ఆలనా పాలన పై దృష్టి పెట్టాలన్నారు. పిల్లలను అక్రమంగా దత్తత ఇవ్వడం కూడా చట్ట విరుద్ధమే అవుతుందని, అటువంటి ఎవ్వరూ చేయవద్దని ఆయన పునరుద్ఘాటించారు. శిశువుల సంరక్షణ కోసం స్త్రీ శిశు సంక్షేమ శాఖ పని చేస్తుందన్నారు. యవ్వరైనా అనైతిక, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినట్లు అయితే సంబంధిత శాఖల అధికారులకు, ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వాలనీ ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి వీణ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ వసుమతి, అంగన్వాడీ కార్యకర్త అనురాధ, ఆశ వర్కర్ వరమ్మ లతో పాటు మహిళలు పాల్గొన్నారు.

---

# నామినేషన్ కేంద్రాల వద్ద క్బందోబస్తు

## పరిశీలించిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

## నామినేషన్ కేంద్రాల వద్ద 164 బి ఎన్ ఎస్ (144 ) సెక్షన్ అమలు

## మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజల సహకరించాలి

## ముందస్తు ర్యాలీల, మైక్ పర్మిషన్లు తీసుకోవాలి



నారాయణపేట జిల్లా బ్యూరో జనవరి 28(జనం సాక్షి):
మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో నారాయణపేట జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. నారాయణపేట, మద్దూర్ మున్సిపల్ నామినేషన్ కేంద్రా లను బుధవారం ఆయన పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచన లు చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద 164 బి ఎన్ ఎస్ (144) సెక్షన్ అమల్లో ఉంద ని, 200 మీటర్ల పరిధిలో గుంపులు గుంపులుగా ఎవరు ఉండరాదని స్పష్టం చేశారు. అభ్యర్థితో పాటు ఒకరు లేదా ఇద్దరు ప్రతిపాదకులకే అను మతి ఉంటుందని తెలిపారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్య ర్థులు ర్యాలీలు, వాహనాల మైక్ వినియోగానికి ముంద స్తుగా పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరి అని సూచించా రు. ఎన్నికలు శాంతియు తంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని, నిబంధ నలు ఉల్లంఘిస్తే కఠిన చర్య లు తీసుకుంటామని హెచ్చ రించారు. జిల్లాలో స్వేచ్ఛా యుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని, ఇంతకు ముందు గ్రామపం చాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా జరిగాయని అదేవిధంగా మున్సిపల్ ఎన్నికలు కూడా ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని ఎస్పీ కోరారు. ఎస్పీ తో పాటు ఎస్ బి ఎస్సై నరేష్, మున్సిప ల్ అధికారులు, స్థానిక పోలీ సులు ఉన్నారు.

# ఇబ్బందులు లేకుండా మున్సిపల్ ఎన్నికలు

నివృత్తి చేయాలని సూచించారు. ఫ్రీ సింబల్స్ ను ప్రదర్శించాలని సూచించారు. కలెక్టర్ నామినేషన్ల ప్రక్రియ పరిశీలనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, నగర పాలక సంస్థ కమిషనర్ రామానుజ రెడ్డి, రిటర్నింగ్, అసిస్టెంట్, వార్డు అధికారులు, ఉన్నారు.



# వ్యాక్సిన్‌ఎంసిహెచ్ సెంటర్లో ప్రారంభించిన డిప్యూటీ డిఎంహెచ్వో



మల్దకల్ జనవరి 28 (జనంసాక్షి)
జోగులాంబ గద్వాల జిల్లాపాత డీఎంహెచ్ఓ ఆఫీస్ నందుపారామెడికల్ స్టాఫ్ హెపటైటిస్ బివాక్సిన్ వేయించుకోవాలనిడిప్యూటీ డిఎంహెచ్వో,డిస్టిక్ ఇమినై జేషన్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ కే సిద్ధప్ప తెలిపారు. బుధవారంఎంసిహెచ్ సెంటర్ లోవ్యాక్సిన్ని ప్రారంభించారు. అనంతరం సిబ్బంది అందరికీ వ్యాక్సిన్ వేయి ంచడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్నవారు జిల్లాలో ఉన్నవారు అందరూ కూడా మూడు డోసులు వ్యాక్సిన్ వేయించుకోవాలని, మొదటి డోస్ జనవరి నెలలో, రెండవ డోసు ఫిబ్రవరి నెలలో, మూడవ డోసు బూస్టర్ జూన్ లో వేసుకోవాలని తెలిపారు. ఇట్టి వ్యాక్సిన్ 1.0ఎం.ఎల్ఏంట్రా మస్కులర్ లెఫ్ట్ అప్పర్ ఆర్మ్.వ్యాక్సిన్ తీసుకోవాలని తెలిపారు. జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మహమ్మద్ అస్గార్ అలీ,డిస్టిక్ వ్యాక్సిన్ మేనేజర్ నరేంద్రబాబు, జిల్లా డిపిహెచ్ఎన్ఓ వరలక్ష్మి, జిల్లా ఎన్సిడి కోఆర్డినేటర్ శ్యాంసుందర్, ఏఎస్ ఓ తిరుమలేష్ రెడ్డి,సబ్ యూనిట్ ఆఫీసర్ శివన్న, డిడి యం రామాంజనేయులు, ఎం సి హెచ్ సెంటర్,సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మందకొడిగా నామినేషన్లు

మక్తల్, జనవరి 28 (జనంసాక్షి)
మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో భాగంగా ఈనెల 28 నుంచి 30 వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. అందులో భాగంగా బుధవారం మక్తల్ మున్సిపాలిటీ లో నాలుగు నామినేషన్ల దాఖలు అయ్యాయని మున్సిపల్ కమిషనర్ శ్రీ రాములు తెలిపారు. వార్డు ల వారీగా నామినేషన్లు దాఖలైన వివరాలు ఇలా ఉన్నాయి. 6వ వార్డు లో రెండు, తొమ్మిదవ వార్డు లో ఒకటి, పదవ వార్డు లో ఒకటి దాఖలైయ్యాయని తెలిపారు.





# సైన్స్ డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**నాగర్ కర్నూల్ జనవరి 28 (జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో అధ్యక్షులుగా ఇంజమూరి దశరథం, ఉపాధ్యక్షులుగా. బి.నరేష్, జనరల్ సెక్రెటరీగా కె. రాఘవేందర్, జాయింట్ సెక్రెటరీగా యండి. ముజాఫర్, ట్రెజరరిగా జి. శోభారాణి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీని నియమించుకున్న అనంతరం అధ్యక్షులు ఇంజమూరి దశరథం మాట్లాడుతూ, అవర్ బేస్డ్ విధానం తొలగించి కన్సల్డేట్ పే ఇచ్చే విధంగా ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడానికి తన వంతుగా కృషి చేస్తానని, గెస్ట్ అధ్యాపకులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే విధంగా పోరాడుతామని తెలియజేశారు.

# మృతురాలి కుటుంబానికి అండగా తలసాని అనిల్ రెడ్డి



**ఊర్కొండ జనవరి 28, ( జనం సాక్షి ) ;**
మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన మాడుగుల ఎర్రమ్మ అనారోగ్యంతో మరణించిన విషయం రాచాలపల్లి మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ నాయకులు నాయకులు జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి తక్షణ సహాయం కింద మృతురాలి భర్త బక్కయ్య కు స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య , భాస్కర్, శంకర్, జంగయ్య, నాగయ్య,ప్రవీణ్, బాల మైసయ్య, బాల్ చెన్నయ్య, యం, ప్రభు, మహేష్ పలువురు గ్రామస్తులు పాల్గొని మృతురాలి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# చొక్కనపల్లిలో అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఏర్పాటు

**- అధ్యక్షుడిగా సిర్సనగండ్ల చెన్నయ్య ఏకగ్రీవ ఎన్నిక**

**వెల్దండ జనవరి 28 (జనంసాక్షి):** మండల పరిధిలోని చొక్కనపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా సిర్సనగండ్ల చెన్న య్య, ఉపాధ్యక్షులుగా తాండ్ర వంశీ, ప్రధాన కార్యదర్శిగా గోరటి రాజశేఖర్, కోశాధికారిగా తాండ్ర లక్ష్మణ్ లను గ్రామ యువకుల, సలహాదారుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈదులపల్లి శ్రీనివా సులు, జి. వెంకటయ్య, డి. జంగయ్య, కొమ్ము రమేష్,ఈదులపల్లి మల్లయ్య సార్,ఈదులపల్లి లక్ష్మణ్ ప్రకాష్, మరియు గ్రామ యువకులకు సమక్షంలో నూతన కమిటీని ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు యువకులకు గ్రామస్తులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గాన్ని పలువురు యువకులు, గ్రామస్తులు శాలువాలతో సన్మానించి సత్కరించారు.





## సర్పంచుల పోరం అధ్యక్షురాలిగా గొల్లపల్లి

**పద్మ ఆంజనేయులు**

కొమురవెల్లి (జనం సాక్షి)
కొమురవెల్లి మండలంలోని సర్పంచులందరూ సర్పంచ్ల మండల అధ్యక్షురాలుగా కొమురవెల్లి సర్పంచ్ గొల్లపల్లి పద్మ ఆంజనేయులు ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా తపస్పల్లె సర్పంచ్ పుట్ట కనకరాజ్, ఉప అధ్యక్షులుగా గౌరాయపల్లి సర్పంచ్ బొచ్చు రాజు యాదవ్, కార్యదర్శిగా రాసులాబాద్ సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ కోశాధికారిగా లేనినగర్ సర్పంచ్ దాసరి పర్శరాములు ఎన్నుకొన్నారు. సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలు మాట్లాడుతూ కృతజ్ఞతలు తెలియజేశారు. జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్ల రాజశేఖర్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. కొమురవెల్లి మండల గ్రామాల్లోని సమస్యలున్న అందరితో కలిసి సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో రామ్ సాగర్ సర్పంచ్ రాజలక్ష్మి పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల పరిశీలకులుగా జీ లక్ష్మీబాయి

సాధారణ పరిశీలకులు జి. లక్ష్మీ బాయి బాధ్యతలు స్వీకరించగా జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి,అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య మొక్కను ఇచ్చి సాదరంగా ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అంతకు ముందు ఎన్నికల వ్యయ పరిశీలకులు యం. శ్రీనివాసులు సైతం ఉదయాన్నే బాధ్యతలు స్వీకరించారు.

## పాఠశాలల్లో నిర్మాణ పనులను మార్చిలోపు పూర్తి చేయాలి

పనులు పూర్తయ్యాయని అదేవిధంగా జిల్లాలో 11 భవిత సెంటర్లలో మూడు పూర్తి అయ్యాయని, 8 భవిత సెంటర్లలో పనులు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో పనులను మార్చిలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ (వర్షపు నీటి నిలువ ఇంకుడు గుంతలు) పనులను ఇంకా ఎందుకు చేపట్టలేదని ఆమె అసహనం వ్యకం చేశారు. రెండు సార్లు టెండర్లు పిలిచినా ఎవరూ రాలేదని టీ.జి.ఈ.డబ్లు ఐ.డి.సి ఈ ఈ తెలిపారు.రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం జిల్లాలో పాఠశాలలో శిథిలావస్థలలో ఉన్న భవనాలను గుర్తించి వాటిని కూల్చివేయాలని కలెక్టర్ ఆదేశించారు. మరుగు దొడ్లు లేని పాఠశాలకు గుర్తించి వాటికి డిఆర్డిఎ కు లెటర్ రాసి పంపాలని మరుగు దొడ్ల నిర్మాణ పనులను ఏంజి ఎన్ఆర్ ఈజిఎస్ పథకం ద్వారా చేయించాలని, జిల్లాలో ఎక్కడ కూడా మరుగు దొడ్లు లేని పాఠశాలలు ఉండరాదని చెప్పారు. పాఠశాలలను సందర్శించి స్థల పరిశీలన చేయాలని ఈ ఈ పి ఆర్ కు సూచించారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి ద్వారా పాఠశాలలో చేస్తున్న అభివృద్ధి పనులు పూర్తయ్యాయ ? లేదా అని అడిగి తెలుసుకున్నారు.పనులు ప్రారంభం కాని పాఠశాల వివరాలను విద్యాశాఖకు సమర్పించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, టి.జి.ఈ.డబ్లు ఐ.డి.సి ఈఈ రామచందర్,డి ఈ ఈ లు జబ్బార్,విలోక్, కృష్ణ రెడ్డి,ఏ ఈ లు రఘునందన్, జమీల్ లు పాల్గొన్నారు.



# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**జగబోయినపల్లి సర్పంచ్ సోనీ నరసింహ**



ఊరుకొండ జనవరి 28, (జనం సాక్షి) పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని గ్రామ సర్పంచ్ సోనీ నరసింహ అన్నారు. బుధవారం మండలంలోని జగబోయినపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు ఆహ్వానం కార్యక్రమంలో భాగంగా సామూహిక శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రషీద అంగన్వాడీ టీచర్ సంతోషాలు గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారంతో గర్భిణీలు బాలింతలు చిన్నారులకు సంపూర్ణ పోషకాహారం అందుతుందని చెప్పారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాలను పరిరక్షిం చుకోవాలని కోరారు. గర్భిణీలు ప్రసవించిన అనంతరం బిడ్డకు తల్లిపాలు తాగించడంతో జీవితానికి సరిపడా ఆరోగ్యాన్ని అందించిన వారమవుతమనీ వారు సూచించారు. గర్భిణీలు, బాలింతలు ఆకుకూరలు పండ్లు పప్పు పాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత సమాజంలోని మనుషులు పోషకాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారు, పట్టణాల్లో, పల్లెలో అని తేడా లేకుండా అవగాహన లోపంతో మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బు లాంటి అనారోగ్యాలకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు. మనం తీసుకుని ఆహారంలో ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్ తో కూడిన పరిపూర్ణ ఆహారంతో రోగాలు దూరం అవుతాయని కూరగాయలు, పండ్లు, పప్పు దినుసులు, గింజలు ,విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలువలు, జీడిపప్పు, బాదం పోషకాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యమని వారు వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్యాంసుందర్ గౌడ్ వార్డు సభ్యురాలు భవాని, ఉపాధ్యాయుడు రవి, తదితరులు పాల్గొన్నారు.

# టీవి ఏఇ జేఏసీ పేట జిల్లా నూతన కమిటీ ఎన్నిక



నారాయణపేట జనవరి 28 (జనం సాక్షి)
విద్యుత్ సంస్థలో 20వెల మంది అర్టిజన్ ఉద్యోగులకి ఎ.పి.ఎస్.ఇ.బి నియమ నిబంధనలు కన్వర్షన్ చెయాలని డిమాండ్‌తో బుధవారం నారాయణ పేట జిల్లాలోని సింగారం సబ్ స్టేషన్ దగ్గరలో ఏర్పాటు చెసిన సమావేశంలో 9 యునియన్ల అర్టిజన్ ఉద్యోగుల టి.వి.ఎ.ఇ జెఎసి రాష్ట్ర కమిటి పిలుపు మెరకు నారాయణ పెట్ డివిజన్ టీ.వి.ఎ.ఇ.జెఎసి నూతన కమిటి ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నరసింహులు ఉపాధ్యక్షులుగా లక్ష్మీకాంత్ ,రమేష్ కన్వీనర్ జైపాల్ బి శ్రీధర్ కో కన్వీనర్ రవీందర్ గౌడ్ కోశాధికారి వెంకట్ రాములు జాయింట్ సెక్రెటరీ రమేష్ గౌడ్ మల్కయ్య శ్రీనివాసు కూర శ్రీనివాసు మహేశ్వర్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, నూతన కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ ఉద్యోగులు విద్యుత్ సంస్థలులో గత 25 సంవత్సరాలుగా ప్రాణాలు తెగించి సంస్థలు నిరంతరం విద్యుత్ సరఫరా కొనసాగిస్తూ ఆర్టిజన్ ఉద్యోగులు సేవలందిస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు ఎలాంటి పదోన్నతులు కూడా లేవని బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ రూల్స్ అమలు పరిచి ఆర్టిజన్ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆయన అన్నారు. ఏపీ ఎస్ ఈ బి రూల్స్ అమలుపరచి ఆర్టిజన్ ఉద్యోగులకి కన్వెన్షన్ కల్పించాలని యాజమాన్యానికి డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ఉద్యమాలు ధర్నాలు అవసరమైతే సమ్మె చేయటానికి సిద్ధమని న్యాయమైన డిమాండ్లను యజమాన్యము వెంటనే పరిష్కరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి టీవీ ఏ ఈ జేఏసీ కంపెనీ ఆర్గనైజర్ సెక్రెటరీలు సైదుల్ దశరథం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా చైర్మన్ జాకిర్ దిల్దార్ సురేష్ నారాయణపేట డివిజన్ ఆర్టిజన్ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ సంక్షేమం

**చీర్కపల్లి సర్పంచ్ పగడాల రవి**

రేవల్లి, జనవరి 28 (జనంసాక్షి)
గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణంలో రైతులకు నష్టం జరుగుతుందంటే మేము రైతుల పక్షాన ఉంటామని చీర్కపల్లి గ్రామ సర్పంచ్ పగడాల రవి అన్నారు. మేము కాంగ్రెస్ పార్టీ ప్రజల మద్దతుతో గెలిచిన సర్పంచులము కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో రిజర్వాయర్ కు సంబంధించి ఏకాభిప్రాయం తీసుకోకుండా ప్రజల నిర్ణయం మేరకే మేము నిర్ణయం తీసుకుంటామని అన్నారు. మేము ప్రజల పక్షాన ప్రజలతో ఎమ్మెల్యే తో కలిసి ఖచ్చితమైన వివరణ తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ ప్రాజెక్టులు నిర్మించిన రైతులను, ప్రజలని మెప్పించిన తర్వాతనే ప్రాజెక్టుల నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో జీవోలు విడుదల చేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదని అన్నారు. - ఏదుల రిజర్వాయర్ కోసం ఎన్ని కమిషన్లు తీసుకున్నారు కమిషన్ల గురించి మాట్లాడుతున్న నాయకులకు గతంలో మీరు ఏదుల ఎర్రగట్టు వీరాంజనేయ రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా మీరు వివిధ గ్రామాల సర్పంచులుగా, జడ్పిటిసిలు, ఎంపీటీసీగా ఉన్నారు కదా, ఆ సందర్భాల్లో మీరు ఎన్ని కమిషన్లు తీసుకున్నారు, మీరు తీసుకున్నది నిజమా? కాదా? లేక మాజీ మంత్రి తీసుకున్నారా? దీని వివరణ ఇవ్వండని డిమాండ్ చేశారు. మమ్మల్ని కమిషన్ల కోసమే అంటున్నారు కదా గతంలో మీరు ఎన్ని కమిషన్లు తీసుకున్నారని ఈ సందర్భంగా ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా కొంకలపల్లి, బండరాయిపాకుల గ్రామ ప్రజలను ఒప్పించడానికి మీ నాయకులు ఎంతో శ్రమించారు కదా! మరి వాళ్ళు ఎన్ని కమిషన్లు తీసుకున్నారో, ఎంత కమిషన్ ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.






## విద్యాభివృద్ధికి హద్నూర్ సర్పంచ్ చేయూత

**న్యాల్ కల్, జనవరి 28, (జనం సాక్షి) :** మండలంలోని హద్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి, విద్యాభివృద్ధికి స్థానిక సర్పంచ్ మాతంశెట్టి ప్రవీణ్ కుమార్, స్థానిక నాయకులు చేయూతను అందించారు. బుధవారం పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్.. విద్యార్థులకు 200 ప్లేట్లు, మరో 200 గ్లాసులను అందజేశారు. స్థానిక బారాస నాయకుడు షబ్బీర్ ఖాన్ రూ:10000 మేర ఆర్థిక సాయాన్ని అందించారు. పాఠశాల అభ్యున్నతికి తమవంతుగా ఎల్లవేళలా చేయూతను అందిస్తామని ఇరువురు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 28 (జనం సాక్షి):** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ను అదనపు ఎస్పీ మహేందర్, అదనపు కలెక్టర్ నగేష్ లతో కలసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లో భాగంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఆర్ ఓ బాబు రావు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తప్పులు లేకుండా నామినేషన్ పత్రాలు నింపాలి

- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 28 (జనం సాక్షి):** తప్పులు లేకుండా నామినేషన్ పత్రాలు నింపాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. మెదక్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ పత్రాలలో తప్పులు లేకుండా నింపేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## బందోబస్తును పరిశీలించిన జిల్లా అదనపు ఎస్పీ

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 28 (జనం సాక్షి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన సందర్భంగా మెదక్ మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రం వద్ద బందోబస్తును జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. నామినేషన్ కేంద్రానికి అభ్యర్థితో పాటు ఒకరు లేదా ఇద్దరు ప్రతిపాదకులు మాత్రమే అనుమతించబడతారని తెలిపారు. అభ్యర్థులు మరియు వారి అనుచరులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్?కు అంతరాయం కలగకుండా వాహనాలను దూరంగా పార్క్ చేయాలని, గుంపులుగా రావడం, నినాదాలు చేయడం, ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ, మెటల్ డిటెక్టర్లు, బారికేడ్లు, ట్రాఫిక్ నియంత్రణ వంటి భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. జిల్లాలో



శాంతియుత, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ వెంట మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్, ఎస్ఐలు లింగం, విఠల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పకడ్బందీగా నామినేషన్ ప్రక్రియ



- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 28 (జనం సాక్షి):** పకడ్బందీగా మున్సిపల్ నామినేషన్ల ప్రక్రియ జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. బుధవారం నర్సాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను ఆర్డీఓ, తాహసిల్దార్ ,మున్సిపల్ కమిషనర్ తో కలిసి పరిశీలించారు.నామినేషన్ పత్రాలను, వివిధ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఎన్నికల సంఘం నియమాలను అనుసరించి కొనసాగాలన్నారు.నామినేషన్ పత్రాలలో తప్పులు నింపకుండా చూడాలన్నారు. నామినేషన్ పత్రాలతో పాటు జతచేసే జిరాక్సును సరిచూసి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీఓ మైపాల్ రెడ్డి, తాహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, తదితరులు ఉన్నారు.

## ఏడుపాయల టీ జంక్షన్ వద్ద బస్టాండ్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**మెదక్, జనవరి 28 (జనం సాక్షి):** జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాలతో ఏడుపాయల టీ జంక్షన్ వద్ద బస్టాండ్ ఏర్పాటుకు అధికారులు బుధవారం స్థల పరిశీలన చేశారు. రాష్ట్రంలోని ప్రఖ్యాత ఏడుపాయల వన దుర్గ భవాని మాత దేవాలయాన్ని సందర్శించే భక్తులు కొల్చారం మండలం పోతంశెట్టి పల్లి చౌరస్తా సమీపంలోని ఏడుపాయల టీ జంక్షన్ వద్ద బస్టాండ్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని స్వయంగా పరిశీలించిన కలెక్టర్ గత ఏడాది వేసవిలో తాత్కాలిక బస్టాండ్ ను టీ జంక్షన్ వద్ద ఏర్పాటు చేయించారు. జాతర సమయానికి శాశ్వతంగా జాతీయ రహదారికి ఇరువైపులా బస్టాండ్ ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ ఆర్టీసీ అధికారులను కలెక్టర్ ఆదేశించడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం అధికారులు స్థల పరిశీలన చేశారు. మెదక్ హైదరాబాద్ ప్రధాన జాతీయ రహదారిపై ఇరువైపులా రెండు



బస్టాండ్ ల ఏర్పాటుకు ఆర్టీసీ మెదక్ డిపో మేనేజర్ సురేఖ ఆధ్వర్యంలో అధికారులు బుధవారం స్థల పరిశీలన చేశారు. నర్సాపూర్ నుండి మెదక్ వెళ్లే మార్గంలో, మెదక్ నుండి నర్సాపూర్ వైపు వెళ్లే మార్గంలో ఇరువైపులా బస్టాండ్ ఏర్పాటుకు అధికారులు ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్, సర్వేయర్ అనురాధ, ఏడుపాయల ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ బరిలో జాగృతి అభ్యర్థులు

మున్సిపల్ గెలుపు సామాజిక తెలంగాణ సాధనకు తొలిమెట్టు

రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్

**తూప్రాన్ జనవరి 28 ( జనం సాక్షి):::** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక చైర్మన్ కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికల్లో జాగృతి అభ్యర్థులు పోటీలో ఉంటారని రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ వెల్లడించారు. బుధవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని గజ్వేల్, తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల్లో జాగృతి అభిర్థులు పోటీ చేస్తారని తెలిపారు. జాగృతి కార్యకర్తలు, కవితక్క అభిమానులు, తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన కుటుంబాలను బరిలో నిలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో జాగృతి అభ్యర్థులు సింహం గుర్తుపై పోటీ చేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తూ గత ప్రభుత్వాల అవినీతి, అక్రమాలు, బీసీ రిజర్వేషన్ అమలు, హక్కుల సాధనపై ప్రజలను చైతన్యం చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో 60 శాతానికి పైగా జనాభా ఉన్న బీసీలను ఓటు బ్యాంకుగా ఆయా పార్టీలు వాడుకుంటున్నట్లు విమర్శించారు. పాలకులకు కనువిప్పు కలిగించడమే లక్ష్యంగా తమ పార్టీ బరిలో ఉంటుందని వివరించారు. మున్సిపల్ ఎన్నికల గెలుపు సామాజిక తెలంగాణ సాధనలో తొలి అడుగు కావాలని యాదగిరి పిలుపునిచ్చారు.



# ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 28 ( జనం సాక్షి):** ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు చేయా లని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం రంజాన్ మాసం ఏర్పాట్లపై జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అదనపు ఎస్ పి మహేందర్, నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్, సంబంధిత అధికారులతో, సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ..పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రార్థన మందిరాల వద్ద శాంతి భద్రతల పరిరక్షణ చేయాలని, ట్రాఫిక్ నియంత్రించి, కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు.జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు, మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్ల కోసం అధికారులకు



సూచనలు జారీ చేశామని అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా మసీదుల వద్ద ఎక్కడైనా డ్రెయినేజి, అప్రోచ్ రోడ్డు గుంతల మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలని అన్నారు. మసీదుల వద్ద హైమాస్ లైట్, వీధిదీపాల పని తీరు పర్యవేక్షించాలని, మసీదుల వద్ద పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు.ప్రతి మసీదు వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరంతరాయ విద్యు త్ సరఫరా ఉండాలని, మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరాను అందిస్తామని అన్నారు. ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మస్జిద్ దగ్గర త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని ముఖ్యంగా ఈద్గాలు, కబ్రస్తాన్ లలో పిచ్చి మొక్కలు తొలగించాలని పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీలలో ఉన్న మస్జిద్ జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశు ద్ధ్య పనులు జరిగేలా పంచాయతీ. అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మజీద్ పరిసరాలలో సిసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అనంతరం ప్రతి మసీదు వద్ద చేయా ల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతోనే పేదలకు నాణ్యమైన విద్య

## - ప్రొఫెసర్ కె. లక్ష్మీనారాయణ




**?మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 28 (జనం సాక్షి):** తెలంగాణలో ప్రభుత్వ విద్యా రంగం మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ స్టేట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రొఫెసర్ కె. లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం మెదక్ పట్టణంలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన 'తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ మెదక్ జిల్లా సర్వసభ్య సమావేశం'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్?లో విద్యారంగానికి కనీసం 15శాతం నిధులు కేటాయించాలని, అప్పుడే మౌలిక సదుపాయాల కల్పన సాధ్యమవుతుందని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు అరకొర వసతులతో, ఒకరిద్దరు ఉపాధ్యాయులతోనే నడవడం దురదృష్టకరమని, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించా లని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను బోధనకు దూరంగా ఉంచి, విద్యా సంబంధం లేని పనులు అప్పగించడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల మనుగడ కేవలం ఉపాధ్యాయుల వల్లనే కాకుండా, తల్లిదండ్రులు, ప్రజల చైతన్యం, నిరంతర పర్యవేక్షణ ద్వారానే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అనంతరం ఈ సమావేశంలో కమిటీ రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షులు వై.అశోక్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి కె. రవి చందర్, టీపిటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బి.కొండల్ రెడ్డి లు మాట్లాడుతూ.. విద్యా రంగంలో ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న అశాస్త్రీయ ధోరణులను ఎండగట్టాలని, శాస్త్రీయ విద్యా విధానాల కోసం పోరాడాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డా. పిడి ఆనందం, జె. రాంచంద్రం, బి. ముత్యాలు, విద్యాసాగర్, రాజేందర్, హీరాలాల్, రెసిడెన్సియల్ టీచర్స్, పిడిఎస్ యూ విద్యార్థు లు, టీపిటీఎఫ్ జిల్లాకమిటి సభ్యులు, విద్యాభిమానులు పాల్గొన్నారు.

**మెదక్ జిల్లా కమిటీ ఎన్నిక:** ఈ సర్వసభ్య సమావేశంలో భాగంగా మెదక్ జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా యాదగిరి గౌరవ అధ్యక్షులు గా డా. పిడి ఆనందం,అసోసియేట్ అధ్యక్షులు గా సంగయ్య, ఉపాధ్యక్షులుగా రాంచంద్రం,ముత్యాలు, రాంకిషన్, భుజంగరెడ్డి, జోజప్ప, ప్రధాన కార్యదర్శిగా హీరాలాల్, అసోసియేట్ ప్రధాన కార్యదర్శిగా, రాజేంద్ర ప్రసాద్ కార్యదర్శులు గా మహేష్, ఉదయ్, జీవరత్నం, విద్యా సాగర్ ఉషారాణి తదితరులు ఎన్నికయ్యారు.

# మొదటిరోజు నాలుగు నాలుగు నామినేషన్లు

**తూప్రాన్ జనవరి 28 ( జనం సాక్షి):** బుధవారం రోజున తూప్రాన్ పురపాలక సంఘ కార్యాలయం పరిధిలో మున్సిపల్ 2వ సాధారణ ఎన్నికలలో భాగంగా ఈరోజు పురపాలక సంఘ కార్యాలయం నందు 4 నామినేషన్ల వచ్చినట్టు తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు. 2వ వార్డ్ నుండి కొక్కొండ దీపక్ రెడ్డి (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్), 3వ వార్డు నుండి చిట్టిమల అనిల్ కుమార్ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్) 10 వ వార్డు నుండి సంఖ్య అలేఖ్య (బిజెపి)మరియు 16వ వార్డు నుండి కంటయ పాలెం నవ్య శ్రీ (బిజెపి) నుండి నామినేషన్లను స్వీకరించినట్లు కమిషనర్ తెలిపారు



# పుర పోరుకు మొదటి రోజు 26 నామినేషన్లు



**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 28 (జనం సాక్షి):** జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలలో 75 వార్డులకు జరగనున్న ఎన్నికలకు మొదటి రోజైన బుధవారం 26 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మెదక్ లో 32 వార్డులు ఉండగా 12 నామినేషన్లు, రామయంపేట్ లో 12 వార్డులు ఉండగా ఏడు నామినేషన్లు, నర్సాపూర్లో 15 వార్డులు ఉండగా మూడు నామినేషన్లు, తూప్రాన్ లో 16 వార్డులు ఉండగా నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. మెదక్ లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఐదు నామినేషన్లు, బిఆర్ఎస్ పార్టీ నుంచి ఐదు నామినేషన్లు, బిజెపి నుంచి రెండు నామినేషన్లు దాఖలయ్యాయి.

# భారీ వాహన డ్రైవరలకు కంటి పరీక్షలు

**జిల్లా రవాణా అధికారి మేఘా గాంధీ**

**నారాయణపేట జిల్లా బ్యూరో జనవరి 28 (జనం సాక్షి):**రోడ్డు భద్రతా మాసోత్సవం సందర్భంగా భారీ వాహన డ్రైవరులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా రవాణా అధికారి మేఘా గాంధీ తెలిపారు. 2026లో భాగంగా బుధవారం 28వ రోజున భారీ వాహనాల డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్ల కోసం ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రొఫెసర్ డాక్టర్ పి. రాందాస్, క్యాంప్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ సునీల్, డాక్టర్ సాదిక్ మరియు వారి బృందం వచ్చి డ్రైవర్లందరికీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్?టిఏ సిబ్బంది జి. మేఘా గాంధీ డిటిఓ, సాయి తేజ రెడ్డి ఏఎంవిఐ, విద్యా సాగర్ ఏఓ, రాజేష్ ఆర్?టిఏ సభ్యులు, సృజన్, రవి, నరహరి డిబిఏలు మరియు సాధారణ ప్రజలు పాల్గొన్నారు.




# మానవత్వం చాటుకున్న జిల్లా అదనపు ఎస్పీ



**క్షతగాత్రులను స్వయంగా అంబులెన్స్‌లో ఎక్కించిన అదనపు ఎస్పీ**

**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 28 (జనం సాక్షి):** ప్రార్థించే పెదవుల కన్నా... సహాయం చేసే చేతులు మిన్న... జిల్లా అదనపు ఎస్పీ మనసు వెన్న... జిల్లా అదనప ఎస్పీ మహేందర్ బుధవారం రామ యంపేట వైపు నుంచి అక్కన్నపేట వస్తున్న క్రమంలో అక్కన్నపేట ఫారెస్ట్ పార్క్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బస్వాపూర్ గ్రామం నుంచి పాతూర్ సంతకు వెళ్తున్న ఆటో అదుపు తప్పి ట్రాక్టర్?ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఢీకొన్న తీవ్రతకు వాహనం పూర్తిగా ధ్వంసమై, ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. అదే వాహనంలో ఉన్న మరికొందరు తీవ్రంగా గాయపడగా, ప్రమాదంతో రహదారిపై ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపో యింది. ఇదే సమయంలో రామాయంపేట వైపు వెళ్తున్న మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ప్రమాదాన్ని గమనించి వెంటనే ప్రమాద స్థలానికి చేరుకు న్నారు. క్షతగాత్రులను సహాయపడేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో, ఆయన తన గన్?మన్ ప్రశాంత్, డ్రైవర్ గోవర్ధన్, మరియు కాట్రాయల్ సర్పంచ్, సహాయంతో గాయపడిన వారిని స్వయంగా అంబులెన్సులో ఎక్కించి ఆసుపత్రికి తరలించారు. అనంతరం అక్కడే ఉండి ట్రాఫిక్ నియంత్రణ చేపట్టి వాహనాల రాకపోకలను సజావుగా నిర్వహించారు. అదనపు ఎస్పీ చూపిన మానవత్వం, సేవాభావం అక్కడున్న ప్రజలను ఆకట్టుకుంది. విధి నిర్వహణకే పరిమితం కాకుండా, ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలవడం పోలీస్ శాఖ సేవాతత్వానికి నిదర్శనంగా నిలిచింది.





## ఉత్తమ ఫలితాలు సాధించాలి : ఎంఇఒ



**మల్దకల్ జనవరి 28 (జనంసాక్షి)**కేటీ దొడ్డి మండల పరిధిలోని కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం తెలుగు సబ్జెక్ట్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. విద్యాశాఖ అధికారి విజయభాస్కర్ కొండాపురంలో జరిగిన తెలుగు సబ్జెక్టు కాంప్లెక్స్ హాజరయ్యారు. కాంప్లెక్స్ లో నేర్చుకున్న విషయాలను తరగతి గదిలో ఇంప్లిమెంట్ చేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శంకర్, వివిధ పాఠశాల తెలుగు పండిట్ ఉపాధ్యాయులు తదితరులు హాజరయ్యారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి ఉపసర్పంచ్



**శ్రీరంగాపూర్ జనవరి 28 జనం సాక్షి**

శ్రీరంగాపూర్ మండలం తాటిపాముల గ్రామ బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఉపసర్పంచ్ కృష్ణయ్యతో పాటు దాదాపు 60 మంది కార్యకర్తలు మరియు తదితరులు బుధవారంలో కాంగ్రెస్ పార్టీ చేరారు. వీరికి వనపర్తి శాసనసభ్యుడు తుడి మేఘారెడ్డి నంది హిల్స్‌ని తన నివాస కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని ఉప సర్పంచ్ కృష్ణయ్య అన్నారు, కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా వారి రాజకీయ పనులు చేసుకోవచ్చని ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని ఏదైనా సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే తుడిమేగారెడ్డి వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు విష్ణువర్ధన్ గౌడ్ ,పరమేశ్వరమ్మ , బిచ్చన్న నాయుడు, అలివేలమ్మ బజార య్యా, చిన్న రాముడు, గ్రామ నాయకులు పి రాజా గౌడ్ ,సూర్య బాబు, బాలునాయక్, బోయ శీను ,పి మురళి గౌడ్ ,ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంజిత్ ,బాలరాజు, శేఖర్, ధర్మరాజు, సుధాకర్, తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

**వనపర్తి బ్యూరో జనవరి 28 జనంసాక్షి**

వనపర్తి మున్సిపాలిటీ 30 వ వార్డు పరిధిలో ఉన్న సాయి నగర్ కాలనీ, ఐజనగర్ కాలనీ, జంగిడిపురం, నంది హిల్స్ నుంచి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో 60 మంది మహిళలు ,పురుషులు, యువకులు బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి సమక్షంలో పార్టీ చేరారు. పార్టీలో చేరిన వారందరినీ ఎమ్మెల్యే మేఘా రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ... ప్రజలు వాస్తవాలు గ్రహించి, ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షతులై పార్టీలో చేరడం జరిగిందని స్పష్టం చేశారు. రేవంత్ సర్కార్ చేస్తున్న సంక్షేమం సబండ వర్గాలకు మేలు జరిగేలా కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, గోపి గౌడ్, స్వప్న, సంధ్య, రోజా, అవినాష్, రఘు, వెంకటేశ్వర రెడ్డి, భాషా, కృష్ణారెడ్డి, పలువురు పాల్గొన్నారు.



## పటాన్చెరు సమగ్ర అభివృద్ధి.. సంక్షేమమే మా ప్రాధాన్యత

**శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**మూడు కోట్ల 30 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు..**

**పటాన్చెరు జనవరి 28(జనం సాక్షి)**

నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరు డివిజన్ సమగ్ర అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో మూడు కోట్ల 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, ప్రహరీ గోడల నిర్మాణ పనులకు బుధవారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా విస్తరిస్తున్న పటాన్చెరు డివిజన్, జేపీ కాలనీ డివిజన్ల పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పూర్తి పారదర్శకతతో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా సిసి రోడ్లు, యూజీడిలు, పార్కుల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు.

**30 లక్షల రూపాయల సొంత నిధులతో షాపింగ్ కాంప్లెక్స్..**

పటాన్చెరు డివిజన్ పరిధిలోని చోటి మసీద్ కమిటీ ఆధ్వర్యంలో గల స్థలంలో 30 లక్షల రూపాయల సొంత నిధులతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ఎల్లప్పుడూ తాను ముందుంటానని తెలిపారు. త్వరిత గతిన పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతుందని తెలిపారు. షాపింగ్ కాంప్లెక్ కిరాయిల ద్వారా మసీదు నిర్వహణకు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పటాన్చెరు డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్,





మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, పట్టణ పుర ప్రముఖులు, మైనార్టీ మత పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంఎన్ ఆర్ఇ జిఎ చట్టాన్ని అమలు చేయాలి



**మల్దకల్ జనవరి 28 (జనంసాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో బుధవారము జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి సందర్శించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని కోరుతూ మహాత్మాగాంధీ విగ్రహంవద్ద వినతి పత్రాన్ని అందజేశారు. ప్రజలకు అవసరమైన పని పొందే చట్టబద్ధ హక్కు సంవత్సరంలో ఎప్పుడైనా పని కోరుకునే హక్కు దేశవ్యాప్తంగా ఎంజిఎన్ ఆర్ ఇజిఎఅమలు గ్రామపంచాయతీలకు పనులను ఎంపిక చేసే ప్రణాళిక రూపొందించే అధికారం కల్పించాలని కోరుతున్నారు.పనికోరిన తేదీ నుంచి 15 రోజులు లోపు ఉపాధి కల్పించకపోతే చట్ట నిబంధనల ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శైలజ శ్రీనివాస్ రెడ్డి, అమరవాయి సర్పంచ్ తూమ్ కృష్ణారెడ్డి,తిమ్మప్ప,కేఎం ఏసు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణులు ఐక్యంగా ఉండాలి



**- నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంపుల విజయ్ కుమార్**

**చారకొండ,జనవరి 28(జనంసాక్షి)**నాయి బ్రాహ్మణులు ఐక్యంగా ఉండాలని నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంపుల విజయ్ కుమార్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో చారకొండ నాయి బ్రాహ్మణ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధరల పట్టిక,గుర్తింపు కార్డులు అందజేశారు. అనంతరం చారకొండ మండలం నూతన నాయి బ్రాహ్మణ సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బొల్లంపల్లి రవి నాయి, ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి సత్యనారాయణ నాయి,గౌరవాధ్యక్షులుగా తిరుపతయ్యానాయి, ఉపాధ్యక్షులు ఎలిమిసేటి శివ, కోశాధికారిగా కామోజు శ్రీను,సంయుక్త కార్యదర్శి బొల్లంపల్లి శ్రీశైలం తోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో బొల్లంపల్లి వెంకటయ్య,బొల్లంపల్లి అనిల్,నిరంజన్,కృష్ణ, జంగయ్య, వెంకటేశం,శివ,కామోజు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎం - కారు ఢీ వ్యక్తి అక్కడికక్కడే మృతి



**వెల్దండ జనవరి 28 ( జనంసాక్షి ) :**

వెల్దండ మండలం నారాయణపూర్ గ్రామ సమీపంలో బుధవారం హైదరాబాద్ శ్రీశైలం ప్రధాన రహదారిపై డీసీఎం కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కల్వకుర్తి నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న డీసీఎం ఆమనగల్ నుంచి కల్వకుర్తి వైపు వస్తున్న కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం చరికొండ గ్రామానికి చెందిన వల్లపు దాసు వెంకటేష్ (30) అక్కడికక్కడే మృతి చెందారు. డీసీఎం డ్రైవర్ అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానిక ప్రజలు తెలిపారు. అనంతరం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. మృతుని తల్లి వల్లపు దాసు అలివేలు ఘటన స్థలానికి వచ్చి చూడగా , కారులో నుంచి ఎగిరిపడి తన కుమారుడు నడిరోడ్డుపై పడి తల పగిలి విగతాజీవిగా పడి ఉండడం చూసిన తల్లి కన్నీరు మున్నీరయ్యారు. అతివేగంతో డీసీఎం నడిపి ప్రమాదానికి కారణమైన వ్యక్తి కేశంపేట మండలం వేముల నర్వ గ్రామానికి చెందిన వెంకటేష్ పై తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఎస్సై కురుమూర్తి ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



# పిఎండిడికేవైతో రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలి

**- కేంద్ర వ్యవసాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ కాంత్ దూబే**



**గద్వాల నడిగడ్డ,జనవరి 28 (జనం సాక్షి):** ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజనతో వ్యవసాయ, అనుబంధ రంగాల్లో రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని కేంద్ర వ్యవసాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ కాంత్ దూబే అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పిఎండిడికేవై కు జోగులాంబ గద్వాల జిల్లా ఎంపికైన నేపథ్యంలో పథకం అమలుపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కేంద్ర వ్యవసాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ కాంత్ దూబే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో వ్యవసాయంతో పాటు ఉద్యాన పంటలు పండించడమే కాక అనుబంధ రంగాలైన మత్స్య, పాడి పరిశ్రమ, తదితర రంగాల్లో కూడా రాణించి ఆర్థికంగా ఎదిగేందుకు కావాల్సిన సహాయ సహకారాలను పిఎండిడికేవై ద్వారా అందించాలన్నారు. జిల్లాలో బీచుపల్లి వద్ద ఆయిల్ మిల్లు కూడా ఉండడంతో ఆయిల్ ఫామ్ పంటలు పండించడం ద్వారా లబ్ధి పొందేలా అవసరమైన శిక్షణ రైతులకు ఇవ్వాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో రాణించాలంటే కృషి విజ్ఞాన కేంద్రం వంటి శిక్షణ సంస్థలు రైతులకు అవసరమైన ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నాబార్డ్, ఇతర బ్యాంకింగ్ రంగాలు ప్రభుత్వం నుంచి రైతులకు సబ్సిడీ రుణాలు పెద్ద ఎత్తున మంజూరు చేస్తుండడంతో అర్హులైన అన్నదాతలందరూ వాటిని సద్వినియోగం చేసుకునేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో వివిధ ప్రాజెక్టుల కింద నీటిపారుదల పుష్కలంగా ఉండడంతో వ్యవసాయంతో పాటు చేపల పెంపకానికి ప్రోత్సహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ, అనుబంధ రంగాల ప్రగతికి ఇప్పటికే వివిధ పథకాలను ప్రవేశపెట్టినందున వాటిని సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత సంబంధిత శాఖల అధికారులపై ఉందన్నారు. జిల్లాలోని రైతులు పీఎండీడీకే వై తో ఆర్థికంగా లబ్ధి పొందేలా పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిఎఓ సక్రియ నాయక్, సంగీత లక్ష్మీ, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, ఎల్డిఎం శ్రీనివాసరావు, మత్స్య శాఖ అధికారిని షకీలా భాను, కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త రాజేంద్ర కుమార్ రెడ్డి, నాబార్డ్ డీడీఎం షణ్ముఖ చారి, ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్,ఇతర శాఖల అధికారులు,తదితరులు, పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్**



**గద్వాల నడిగడ్డ,జనవరి 28 (జనం సాక్షి);** మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎలాంటి తప్పిదాలకు చోటు లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గద్వాల మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల నామినేషన్లు స్వీకరించు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. పోటీ చేయు అభ్యర్థులకు అందించే పత్రాలు, నామినేషన్ డిపాజిట్ రిజిస్టర్, ఇతర రిజిస్టర్లు, సామాగ్రిని కలెక్టర్ పరిశీలించారు. మున్సిపాలిటీకి ఖరారు చేసిన రిజర్వేషన్ల ప్రకారం సంబంధిత వర్గాల అభ్యర్థుల నుంచి నామినేషన్లు తీసుకోవాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు తమ దరఖాస్తుకు జతపరచాల్సిన వయసు,కుల,ఇతరత్రా ధ్రువీకరణ పత్రాలను నిబంధనల ప్రకారం స్వీకరించాలన్నారు.పోటీ చేయు అభ్యర్థులు మున్సిపాలిటీ కి చెల్లించాల్సిన పన్నులు పెండింగ్ ఉంటే వెంటనే కట్టించుకోవాలన్నారు. అభ్యర్థులు నామినేషన్ ఫారాన్ని పూర్తిగా పూరించి, ఏ అంశం కూడా వర్తించని పక్షంలో ఖాళీగా వదలకుండా నిల్ అని నమోదు చేసేలా అధికారులు వారికి స్పష్టంగా తెలియజేయాలన్నారు. నామినేషన్ల డిపాజిట్ స్వీకరించాక రశీదును అందజేయాలన్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థితో పాటు ప్రతిపాదించే ఇద్దరినీ మాత్రమే కేంద్రంలోకి అనుమతించాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ వద్ద పటిష్ట బందోబస్తు ఉండాలన్నారు. సెల్ఫ్ డిక్లరేషన్ ఫామ్ లో ఉండే అన్ని అంశాలను అభ్యర్థులు కరెక్టుగా పూరించేలా అవగాహన కల్పించాలన్నారు. నామినేషన్ స్వీకరణ వివరాలను టి-పోల్ లో పక్కాగా నమోదు చేయాలని, నామినేషన్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా పోటీ చేయు అభ్యర్థులకు అవసరమైన సలహాలను ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. హెల్ప్?డెస్క్ వద్ద వార్డు వారీగా పోలింగ్ స్టేషన్?ల జాబితా తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పత్రాలను పోటీ చేయు అభ్యర్థులకు అందజేయాలనీ, అందులోని మార్గదర్శకాలు వారు క్షుణ్ణంగా అర్థం చేసుకొని పాటించేలా చూడాలన్నారు. ఈ సందర్భంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,మున్సిపల్ కమిషనర్ జానకి రామ్,ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టికెట్ ఎవరికి వచ్చినా కలిసికట్టుగా పనిచేయాలి

**– డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్**

**మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా టికెట్**



**మహబూబ్ నగర్ :** ఎవరికి ఇచ్చినా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహబూబ్ నగర్ కార్పొరేషన్ 60 డివిజన్లకు సంబంధించి పార్టీ నుంచి పోటీచేయడానికి 282 మంది దరఖాస్తులు అందజేసినట్లు తెలిపారు. అన్ని డివిజన్లకు అభ్యర్థుల ఖరారు చివరిదశకు చేరిందన్నారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కమిటీ చర్చిస్తుందని, నేడు అభ్యర్థులను ప్రకటిస్తామని తెలిపారు. పార్టీ తరఫున ఆశావాహులు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేయాలని కోరారు. ఇండిపెండెంట్ గా వేస్తే వారిని పరిగణలోకి తీసుకోమని, ఐఎన్ సీ అభ్యర్థిగా నామినేషన్లు వేయాలని సూచించారు. టికెట్ రానివారు నిరాశచెందకుండా టికెట్ కేటాయించినా అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని కోరారు. 75 ఏళ్ల తర్వాత మహబూబ్నగర్ కార్పొరేషన్ అయిందని, అందరు కలిసికట్టుగా పనిచేసి అభివృద్ధి చేసుకుందామని అన్నారు. కాంగ్రెస్ పార్టీపట్ల విధేయులుగా ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని, అదే విధంగా పార్టీని నమ్ముకొని కొత్తగా వచ్చిన వారికి కూడా ఇస్తామని విలేకరులు అడిగిన ప్రశ్నరు సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి గ్రూపులు లేవని అన్నారు. ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, నాయకులు చంద్రకుమార్ గౌడ్, సీజే బెనహర్, నయీమ్ , రాములు యాదవ్ పాల్గొన్నారు.



4 7 2

# తిమ్మాయిపల్లిలో మృతి చెందిన కుక్కలకు పోస్టుమార్టం చేసిన పశు వైద్య అధికారులు

**- ఈ సంఘటనపై కేసు నమోదు చేసిన చారకొండ పోలీసులు**



**చారకొండ,జనవరి 28(జనంసాక్షి )** మండలంలోని తిమ్మాయిపల్లిలో మృతి చెందిన కుక్కలకు బుధవారం ఆధ్వర్యంలో మండల పశు వైద్యాధికారి శివకుమార్ పోస్టుమార్టం నిర్వహించారు.కొన్ని నెలలుగా తిమ్మాయిపల్లి లో పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలపై దాడులు చేస్తున్నాయి.దీంతో గ్రామస్తులంతా కుక్కల నుండి రక్షించాలని గ్రామపంచాయతీకి తెలియజేశారు.గ్రామ శివారులో కుక్కలకు విషం పెట్టి చంపారని ఉప్పునుంతల మండలం లత్తీపూర్ గ్రామానికి చెందిన స్ట్రే ఎనిమల్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా సంస్థకు చెందిన ముదావత్ ప్రీతి గ్రామ సర్పంచ్ కుమారునితో పాటు పంచాయతీ కార్యదర్శి అందుకు సహకరించిన గోపి లపై చారకొండ పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో హెడ్ కానిస్టేబుల్ శ్రీశైలంగౌడ్ ముగ్గురిపై కేసు నమోదు చేశారు. చారకొండ, ఉప్పునుంతల మండలాల పశు వైద్యాధికారులు శివకుమార్,ప్రవీన్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం గ్రామ శివారులోని సమీపంలోని గుట్ట ప్రాంతంలో పడేసిన కుక్కలను బయటకు తీసి పోస్టుమార్టం చేసి నమూనాలను సేకరించారు.

# పేదల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

**- పార్లమెంట్ ఇన్చార్జీ, టీపీసీసీ ఉపాధ్యక్షులు వేణుగౌడ్**

**మహబూబ్ నగర్ :** పేదల హక్కులను కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఉపాధిహామీ పథకంలో మార్పులు చేసిందని పార్లమెంట్ ఇన్చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు వేణుగౌడ్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఆయన డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీ పేరును తీసివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం 60శాతం, రాష్ట్రం 40 శాతం ఖర్చు చేసేలా ఉపాధిహామీ చట్టాన్ని మార్చినట్లు తెలిపారు.

ఉపాధిహామీ పథకాన్ని రద్దు చేసే కుట్రకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఉపాధిహామీ పథకంలో మార్పులు చేయడాన్ని వ్యతిరేకిస్తూ గ్రామాల్లోకి వెళ్లి తీర్మానాలు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు ఉన్నచోట గ్రామ పంచాయతీ, లేనిచోట గ్రామసభలు నిర్వహించి తీర్మానాలు చేస్తున్నట్లు తెలిపారు. డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చేలా సవరణలు చేసిందని ఆరోపించారు. ఉపాధిహామీ పథకాన్ని యదావిధిగా కొనసాగించాలని గ్రామాల్లో తీర్మానాలు చేయించి టీపీసీసీ పంపిస్తామని అన్నారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో తీర్మానాలు చేయడం జరిగిందని, ఇంకా మిగిలిన గ్రామాల్లో పూర్తి కానున్నట్లు తెలిపారు. సమావేశంలో పరిశీలకులు జంగారెడ్డి, రామారావు, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, నాయకులు చంద్రకుమార్ గౌడ్, సీజే బెనహర్, నయీమ్, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# ఉపాధి హామీ పథకం పేరు మార్పు సరికాదు

**– డిసిసి గద్వాల జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి**

మల్దకల్ జనవరి 28(జనం సాక్షి)గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మారుస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా తిరస్కరిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని అమరవాయి, బిజ్వారం,కుర్తి రావులచెరువు ప్రజలు,నాయకులు గ్రామసభల ద్వారా ఏకగ్రీవంగా తీర్మానం చేసిన వినపత్రాన్ని బిజ్వారంలో గాంధీ విగ్రహం దగ్గర బుధవారం గద్వాల జిల్లా డీసీసీ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి కి సర్పంచులు శైలజ శ్రీనివాస్ రెడ్డి,తూమ్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు.డిసిసి జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి మాట్లాడుతూదేశంలోని పేద, గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్పు చేయడం సరికాదని ఆయన అన్నారు.ఈ పథకంలోని మహాత్మా గాంధీ పేరును తొలగించడం గాంధీజీ ఆశయాలకు అవమానకరమన్నారు. కేంద్రంలోని భాజాప ప్రభుత్వం చేస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్యకు ఇది నిదర్శనమన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిమ్మప్ప,శ్రీనివాసులు, పదలోని భాయి సవరన్న, హెచ్ అంజని,వడ్డే గోపాల్, బి శ్రీను,పెద్ద శీలన్న, వెంకటన్న, హెచ్ వెంకటేశ్వర్లు,దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# మార్మోగిన శివనారాయణస్వామి స్మరణ..

**–భక్తజనసంద్రంగా మారిన నారాయణపురం జాతర**
**–ఆకట్టుకున్న పలు సాంస్కృతిక కార్యక్రమాలు**

**మానవపాడు,జనవరి 28 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండలం, నారాయణపురం గ్రామంలో.. శ్రీ బాలయోగి శివ నారాయణ స్వామి జాతర వేడుక కన్నుల పండుగగా అత్యంత వైభవంగా ప్రారంభమయింది. కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా భక్తుల ఇష్టదైవంగా పూజలు అందుకుంటున్న శ్రీ బాలయోగి శివ నారాయణ స్వామి జాతర మహోత్సవం నారాయణపురం గ్రామంలో అత్యంత వైభవంగా ప్రారంభమైంది.బుధవారం ఉదయం నుంచి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. సత్య నారాయణ స్వామి కళ్యాణం ఉత్సవంలో భాగంగా ముందుగా స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు వేద మంత్రోచ్చరణల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు.

ఈ కళ్యాణ వైభవాన్ని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో వీక్షించారు. నిర్వాహకులు ఏర్పాటుచేసిన భక్తిపరమైన పలు సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవ కమిటీ సభ్యులు త్రాగునీరు, అన్నదానము, వసతులు వంటి సౌకర్యాలు కల్పించారు. జాతర మహోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు అధికారులు భద్రత కల్పించారు.అనంతరం రాత్రి రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు.



# పోరాటాల ద్వారానే హక్కులను సాధించుకోవచ్చు

**– టిడబ్ల్యూజేఎఫ్ మహాసభలో రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య**

అచ్చంపేట జనవరి 28 జన్మ సాక్షి :
జర్నలిస్టుల హక్కుల ను పోరాటం పోరాటాల ద్వారానే సాధించుకోవచ్చని టీ డబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య అన్నారు. బుధవారం నాగర్ కర్నూలు జిల్లా ఎంటిల నాలుగవ మహాసభ అమ్రాబాద్ మండలం మన్ననూరు లో నిర్వహించారు. కార్యక్రమానికి హాజరై మాట్లాడాతు ప్రభుత్వాలు మారిన జర్నలిస్టుల సమస్యలు మాత్రం తీరడం లేదని అన్నారు. జర్నలిస్టుల న్యాయమైన హక్కులు కల్పించడంలో పాలక ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. నేటికీ జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు అందలేదన్నారు. పాలకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందారన్నారు. జర్నలిస్టులకు ఎలాంటి షరతులు విధించకుండా అక్రిడేషన్ కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ద్వారా రావలసిన హక్కులను పోరాటం చేసి దక్కించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ జర్నలిస్టులు సమస్యలతో పోరాటం సూచించారు. జర్నలిస్టులు తమ హక్కుల సాధన కోసం సంఘటితం కావాలని సూచించారు త్వరలో రాష్ట్ర మహాసభలను హైదరాబాద్ మహానగరంలో నిర్వహించడం జరుగుతుందని అందుకు జర్నలిస్టులంతా సంసిద్ధం కావాలని సూచించారు. కార్యక్రమంలో




రాష్ట్ర కో కన్వీనర్లు బండి విజయ్ కుమార్ వల్లాల జగన్ కుడితాడి బాబురావు తన్నీరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టిడబ్ల్యూజేఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా నూతన కమిటీ నియామకం

నాగర్ కర్నూల్ జిల్లా టి డబ్ల్యూ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్ , ధూమర్ల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా రవికాంత్ పులిజాల, కోశాధికారిగా బోడ పాండు, ఉపాధ్యక్షులు నాగయ్య, సహాయ కార్యదర్శి మంత్రాల శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులుగా పద్మనాభరావు, బాలకృష్ణ,

జిల్లా కమిటీ సభ్యులుగా రాజేష్, శివ కృష్ణ, సునీత ఎన్నికయ్యారు. జిల్లా నల్గొండ నుండి జర్నలిస్టులో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను వంద శాతం సాధించాలి

**– గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్**

గద్వాల నడిగడ్డ,జనవరి 28 (జనం సాక్షి)
ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో నిర్దేశించిన సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను వంద శాతం చేరుకునేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ పిలుపునిచ్చారు. నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం లో భాగంగా బుధవారం ఢిల్లీ నుంచి నీతి ఆయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ కు ఎంపికైన దేశంలోని 112 జిల్లాలలోని 513 బ్లాక్ లకు చెందిన ఆయా జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఈవో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమం ఈనెల 28 నుంచి ఏప్రిల్ 14 వరకు మొత్తం 77 రోజులపాటు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఆయా బ్లాక్ లకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. ఇందుకుగాను అధికారులు గ్రామస్థాయి సర్పంచుల నుంచి రాష్ట్ర స్థాయి ప్రజాప్రతినిధుల వరకు అందరి సహకారం తీసుకొని ముందుకెళ్లాలన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని గట్టు మండలం ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ కు ఎంపికవడంతో ఐడీఓసీలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి వీసీలో పాల్గొన్నారు.వీసీ అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ




ఐసిడిఎస్ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రాల్లో 6 నెలల నుంచి ఆరేళ్లలోపు చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేసేలా సంబంధిత అధికారులు తరచూ కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. మరుగుదొడ్లు లేని అంగన్వాడి కేంద్రాల్లో నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లోనూ విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైనన్ని టాయిలెట్ నిర్మాణం చేపట్టాలన్నారు. పశువులకు టీకాల విషయంలోనూ 100% లక్ష్యాలను సాధించేలా పనిచేయాలని పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,డీఈవో విజయలక్ష్మి,గట్టు మండలం ఎంపీడీవో చెన్నయ్య, ఐసిడిఎస్ సిడిపిఓ హేమలత, పిఆర్ ఏఈ రాజ్ కుమార్, డా. వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

గద్వాల నడిగడ్డ,జనవరి 28 (జనం సాక్షి)
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్లు ప్రారంభమైన నేపథ్యంలో,జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు గద్వాల, అయిజ పట్టణాల్లో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ నామినేషన్ స్వీకరణ కేంద్రాలను బుధవారం పరిశీలించారు.ముందుగా గద్వాల పట్టణంలోని మున్సిపాలిటీ నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ,అక్కడ కొనసాగుతున్న నామినేషన్ ప్రక్రియ, నిర్వహణ తీరుపై మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ తో చర్చించారు. అలాగే నామినేషన్ సమయంలో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లపై గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య తో వివరాలు తెలుసుకున్నారు.నామినేషన్ ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుతంగా, సజావుగా సాగేందుకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



అనంతరం అయిజ పట్టణంలోని న్యూ గంజి ప్రాంతంలో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించారు. అక్కడ జరుగుతున్న నామినేషన్ ప్రక్రియపై మున్సిపల్ కమిషనర్ సైదులు తో చర్చించగా, భద్రతా ఏర్పాట్లపై డీఎస్పీ వై. మొగిలయ్య, శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టాటాబాబు, అయిజ ఎస్ఐ శ్రీనివాస్ లతో సమీక్షించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, క్రమబద్ధంగా జరిగేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఇరు పట్టణాల్లో నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఏర్పాటు చేసిన వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ, ట్రాఫిక్?కు అంతరాయం కలగకుండా,అభ్యర్థులు మరియు ప్రజలకు అసౌకర్యం కలగని విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల సమయంలో జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తి అప్రమత్తతతో పనిచేస్తుందని, ప్రజలు పోలీస్, ఎన్నికల అధికారులకు సహకరించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.